www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
08 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్

- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీగౌడ్
- ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అధికారమివ్వాలని పిలుపు

3



### కంటోన్మెంట్ కాంగ్రెస్ లో
## రెబల్ వార్

కంటోన్మెంట్ కాంగ్రెస్ లో రెబల్ బయటికి వచ్చారు. అసంతృప్తితో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. గత తొమ్మిది ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న తనకు టికెట్

2



## ప్రజల హక్కుల కోసం పోరాడే యోధుడు రంగారెడ్డి

హిందూ ధర్మం కోసం, ప్రజల హక్కుల కోసం అనునిత్యం పోరాడే యోధుడు సామ రంగారెడ్డి అని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ

2



## బీఆర్ఎస్ కు ప్రజల గుణపాఠం చెప్తారు

బీఆర్ ఎస్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని దూద్ బావి, పిట్టల బస్తీ,చింత బావి ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు.

3

### కాట శ్రీనివాస్ గౌడ్ కు మద్దతుగా నిలిచిన
# కాంగ్రెస్ శ్రేణులు
## గాంధీభవన్, రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ఆందోళన

- కాటకే టికెట్ ఇవ్వాలని కార్యకర్తల నిరసన
- బి ఫారం బాధ్యత నాది.. గెలిపించే బాధ్యత మీదే
- కాంగ్రెస్ శ్రేణులకు కాట శ్రీనివాస్ గౌడ్ భరోసా

**పటాన్ చెరు-విశాలభారతి :**
కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల మూడవ లిస్టులో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పేరు లేకపోవడం తో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాటా శ్రీనివాస్ గౌడ్ అనుచరులు హంగామా సృష్టించారు. సోమవారం రాత్రి బీరంగూడ, అశోక్ నగర్, బీహెచ్ఈఎల్ కూడలిలలో ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మూడవ లిస్టులో పటాన్ చెరు అసెంబ్లీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్

..మిగతా | 2 | లో







## బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు

- యువత చూపు బీఆర్ఎస్ వైపు
- ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**లింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్,వేముకుంట కాలనీ లకి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీ లకు చెందిన నాయకులు,కార్యకర్తలు, యువకులు,మహిళలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శే రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ప్రభుత్వ విప్,ఆరెకపూడి గాంధీ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని,రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని,కార్యకర్తలే పార్టీ శ్రీరామ రక్ష అన్నారు.ప్రస్తుతం యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందని,యువత ఈ రోజు పెద్ద

..మిగతా | 2 | లో



### మైసమ్మ గూడలో భూ బాధితుల
## విలేఖరుల సమావేశం
### భూ కబ్జాపై ముఖం చాటేసిన మంత్రి మల్లారెడ్డి

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** మేడ్చల్ మండలం మైసమ్మ గూడ సర్వే నెం:648/1 మరియు 650 లో కార్మిక శాఖ మంత్రి అనుచరులు భా కబ్జా చేశారని ఆరోపిస్తూ భాదితుల విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి ఒక తీర్మానాన్ని చేశారు. మైసమ్మ గూడ లోని సర్వే నెం 648/1 650 మరియు 650/2 లో అప్పటి గుండ్లపోచంపల్లి గ్రామ పంచాయతీ లో 1989 లో అనుమతులు పొందిన శ్రీ మల్లికార్జున నగర్ లే ఔట్,కాగా సుమారు 366 మందితో ప్రతి ఒక్కరికి 200 గజాలతో శ్రీ మల్లికార్జున నగర్ లే ఔట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఇది ఇలా ఉంటే మద్దుల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి 2020 సం" లో నకిలీ దస్తావేజుల తో మల్లారెడ్డి విద్యాసంస్థలకు తమ స్థలం ను అమ్మారని ప్రధాన ఆరోపించారు. శ్రీ మల్లికార్జున నగర్ వెంచర్ నిర్వాహకులు నర్సింహ రాజు మద్దుల శ్రీనివాస్ రెడ్డిని అడగగా ఈ స్థలం నాదిని,ధరణి పోర్టల్ నా పేరు ఉంది అని

..మిగతా | 3 | లో




# కాట శ్రీనివాస్ గౌడ్ కు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ శ్రేణులు

- **గాంధీభవన్, రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ఆందోళన**
- **కాటకే టికెట్ ఇవ్వాలని కార్యకర్తల నిరసన**

**పటాన్ చెరువిశాలభారతి :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల మూడవ లిస్టులో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పేరు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాటా శ్రీనివాస్ గౌడ్ అనుచరులు హంగామా సృష్టించారు. సోమవారం రాత్రి బీరంగూడ, అశోక్ నగర్, బీహెచ్ఈఎల్ కూడలిలలో ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మూడవ లిస్టులో పటాన్ చెరు అసెంబ్లీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ పేరును ప్రకటించారు. దీనితో కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఆగ్రహంతో జాతీయ రహదారి పైకి వచ్చి టైర్లు కాల్చి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిల చిత్రపటాలను దగ్ధం చేశారు. అదేవిధంగా మంగళవారం ఉదయం కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు, కార్యకర్తలు, నాయకులు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించి ఆందోళనకు దిగారు. గాంధీభవన్ ఎదుట నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం గత పది సంవత్సరాలుగా కష్టపడుతున్న కాట శ్రీనివాస్ గౌడ్ కు న్యాయం చేసి, పార్టీ బీఫామ్ అందజేయాలని వారు డిమాండ్ చేశారు. టికెట్ కాట శ్రీనివాస్ గౌడ్ కు ఇస్తామని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హామీ మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించినట్టు కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.

**అండగా నిలిచిన అందరికీ పాదాభివందనాలు..**

నాకోసం పోరాడి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ పాదాభివందనాలు..బీ ఫారం తీసుకొచ్చే బాధ్యత నాది.. గెలిపించే బాధ్యత మీదే అని కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గత వారం రోజుల నుండి ఢిల్లీలో ఉండి మంగళవారం ఇంటికి చేరుకున్న కాట శ్రీనివాస్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కాట శ్రీనివాస్ గౌడ్ ఇంటికి చేరుకున్న సమాచారం అందుకున్న పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. వారిని ఉద్దేశించి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ తనకే అని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బి ఫారం తీసుకువస్తున్నానని, పకడ్బందీ ప్రణాళికతో ప్రచారం నిర్వహించి గెలిపించాలని కోరారు. విమర్శలను పక్కన పెట్టి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై గెలుపు, ప్రచారం, ఇతర అంశాలపై చర్చించుకుందామని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# కంటోన్మెంట్ కాంగ్రెస్ లో రెబల్ వార్

- **నామినేషన్ దాఖలు చేసిన గజ్వేల్ కార్తీక్ భరత్**




**కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ కాంగ్రెస్ లో రెబల్ బయటికి వచ్చారు. అసంతృప్తితో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. గత తొమ్మిది ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న తనకు టికెట్ లభించకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న గజ్వేల్ కార్తీక్ భరత్ రెబల్గా తన నామినేషన్ దాఖలు చేశారు. కంటోన్మెంట్లో అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయడంలో ఎప్పుడు ముందున్నాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనతోపాటు పార్టీ సీనియర్ నాయకులను కలుపుకొని పోరాటం చేసిన తనకు ప్రాధాన్యత లభించకపోవడం టికెట్టు ఇవ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దీంతో రెబల్గా పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్న గజ్వేల్ కార్తీక్ భరత్ చరిచప్పుడు లేకుండా చాప కింద నీరు లాగా వారి నేరుగా నామినేషన్ దాఖలు చేయడంతో కాంగ్రెస్ నేతలు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. గజ్వేల్ కార్తీక్ భరత్ నామినేషన్ తో ఓట్లు చీల్చే అవకాశం ఉందని చెప్పి ఇటు స్థానిక కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు చేసిన సేవలే తనను ఎన్నికలు నిలబడేలాగా చేసేయని సందర్భంగా వివరించారు. ఏది ఏమైనా కంటోన్మెంట్ కాంగ్రెస్ లో మాత్రం విభేదాలు ఇంకా కొనసాగుతున్నాయని చెప్పక తప్పదు. ఇప్పటికే ఎన్నికల్లో టికెట్ ఆశించిన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తే మాత్రం తిప్పలు తప్పవు. అభ్యర్థి ఇప్పటికైనా మేలుకొని అసంతృప్తులను సముదాయించి ఎన్నికల్లో కలుపుకొని పోతే గెలిచే అవకాశాలున్నాయి లేదంటే అభ్యర్థికి ఇటు పార్టీకి నష్టం వాటిల్లడం ఖాయమని తెలుస్తుంది. ఇప్పటికైనా భరిలో నిలిచిన అభ్యర్థి అటువైపు అడుగులు వేస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది.



# ప్రజల హక్కుల కోసం పోరాడే యోధుడు రంగారెడ్డి

- **జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి**

**ఎల్బీనగర్, విశాల భారతి:** హిందూ ధర్మం కోసం, ప్రజల హక్కుల కోసం అనునిత్యం పోరాడే యోధుడు సామ రంగారెడ్డి అని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జడ్జెస్కాలనీ ఫేజ్ -1 హనుమాన్టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కల్మషం లేకుండా పదవి ఉన్నా.. లేకపోయినా ప్రజా సేవకే అంకితమై పనిచేస్తున్నారన్నారు. ఎల్బీనగర్లో అప్పుడు టీడీపీ, నేడు బీజేపీ పార్టీ నుంచి అన్ని డివిజన్లలో కార్పొరేటర్లను గెలిపించుకున్న ఘనత సామ రంగారెడ్డిది అన్నారు. ప్రజలు సంపూర్ణమైన మద్దతు బీజేపీ కి ఇవ్వాలని, ఒక్కసారి అవకాశం ఇస్తే నిర్దిష్టమైన ప్రణాళికలతో ఎల్బీనగర్ ను కార్పొరేటర్లను కలుపుకొని మరింత వేగంగా అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్థానిక కాలనీ వాసులు, బీజేపీ నాయకులు కళ్లెం రవీందర్రెడ్డి, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు

- **యువత చూపు బీఆర్ఎస్ వైపు**
- **ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే**
- **ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్,వేముకుంట కాలనీలకి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీ లకు చెందిన నాయకులు,కార్యకర్తలు, యువకులు,మహిళలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ప్రభుత్వ విప్,ఆరెకపూడి గాంధీ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని,రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని,కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అన్నారు.ప్రస్తుతం యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందని,యువత ఈ రోజు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,కంటికి రెప్పలా చూసుకుంటానని గాంధీ తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని,ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు.ఇవాళ కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుండి పెద్ద ఎత్తున యువత, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. వారి ఆశీర్వాదంతో, సూచనలు,సలహాలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.శేరిలింగంపల్లి లో బీజేపీ,కాంగ్రెస్ పార్టీ లు దాదాపు ఖాళీ అయిందని తెలిపారు. ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని గాంధీ పేర్కొన్నారు.మైనార్టీ ల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని,అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామి గా నిలిపారని అన్నారు. అందులోభాగంగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు రూ. లక్ష్య నూట పదహారు ఇచ్చి వారికి కొండత బరోసా అయ్యారాన్నారు.ఆసరా పింఛన్లు,ఒంటరి మహిళా పింఛన్లు,కెసిఆర్ కిట్,కంటి వెలుగు,రైతు బంధు,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి అనేక గొప్పసంక్షేమపథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కెసిఆర్ దేనని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి ,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉరిటీ వెంకట్ రావు, ప్రవీణ్, వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్,గురు చరణ్ దుబే, అక్బర్ ఖాన్ చింత కింది రవీందర్ ,శ్రీకాంత్ రెడ్డి, గిరి, అంజద్ పాషా,యూసఫ్, సందీప్, అవినాష్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరికలు

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,సుభాష్నగర్ 130 డివిజన్ పరిధి, అల్లూరి సీతారామరాజు నగర్ లో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకన్న గౌడ్ సుమారు 50 మంది కలిసి, కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వారికి కమలం కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.పార్టీలో చేరిన వారిలో టి అంజయ్య శివకుమార్ పద్మ బీహార్ లక్ష్మి కరుణశ్రీ విజయలక్ష్మి తో పాటు పాటు సుమారు 300 మంది బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, నాయకులు లక్ష్మీపతి రాజు, భీమరాజు, విజేందర్ రెడ్డి, కుమ్మరి శంకర్, విగ్నేష్, రాము, విజయ్, అఖిల్, క్రాంతి, గంధం కుమారస్వామి, సంజు కుమార్, టైగర్ రాము, గోపి, చక్రి, సంతోష్, పవన్, దేవి, శిరీష, అరుణ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం,
08 నవంబర్ 2023
హైదరాబాద్
03



# మైసమ్మ గూడలో భూ భాదితుల విలేఖరుల సమావేశం

## భూ కబ్జాపై ముఖం చాటేసిన మంత్రి మల్లారెడ్డి

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** మేడ్చల్ మండలం మైసమ్మ గూడ సర్వే నెం:648/1 మరియు 650 లో కార్మిక శాఖ మంత్రి అనుచరులు భూ కబ్జా చేశారని ఆరోపిస్తూ భాదితుల విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి ఒక తీర్మానాన్ని చేశారు. మైసమ్మ గూడ లోని సర్వే నెం 648/1 650 మరియు 650/2 లో అప్పటి గుండ్లపోచంపల్లి గ్రామ పంచాయతీ లో 1989 లో అనుమతులు పొందిన శ్రీ మల్లికార్జున నగర్ లే ఔట్,కాగా సుమారు 366 మందితో ప్రతి ఒక్కరికి 200 గజాలతో శ్రీ మల్లికార్జున నగర్ లే ఔట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఇది ఇలా ఉంటే మద్దుల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి 2020 సం" లో నకిలీ దస్తావేజుల తో మల్లారెడ్డి విద్యాసంస్థలకు తమ స్థలం ను అమ్మారని ప్రధాన ఆరోపించారు. శ్రీ మల్లికార్జున నగర్ వెంచర్ నిర్వాహకులు నర్సింహ రాజు మద్దుల శ్రీనివాస్ రెడ్డిని అడగగా ఈ స్థలం నాదిని,ధరణి పోర్టల్ నా పేరు ఉంది అని హాజమాషి చేస్తున్నారని స్పష్టం చేశారు.

**సోమాజీగూడ ప్రెస్ కబ్ల్ లో జరిగిన మీట్ దిప్రెస్ లో భూ కబ్జాలను ఖండించిన మంత్రి**

మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రక్కన స్థలం కబ్జా చేశారని,మీ అబ్బాయి మహేందర్ రెడ్డి పేరున ఎలా వచ్చిందో తెలుపగరని నిలదీయాగ ముఖం చాటేశారాని సీనియర్ జర్నలిస్టు అశోక్ రెడ్డి ధ్వజమెత్తాడు. ఇదే విషయం పై మల్లారెడ్డి స్పందిస్తూ నేను ఒక్క గుంట కూడ కబ్జా చేయలేదని, కబ్జా జరిగిందని, నిరూపించాలని సవాలు మంత్రి స్థానికులు బాధితులు ఆ స్థలంలో సమావేశం నిర్వహించి మంత్రితో చించేందుకు ప్రయత్నం చేయగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు... భూ బాధితులకు సమాధానం చెప్ప లేకుండా ముఖం చాటేయాడం తో మంత్రి నిజంగానే కబ్జా చేశాడని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్

- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీగౌడ్
- ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అధికారమివ్వాలని పిలుపు




**ఎల్బీనగర్, విశాల భారతి:** తాము అధికారంలోకి వస్తే దళితుడిని సీఎం చేస్తామని కేసీఆర్ ఎన్నికల సమయంలో కల్లిబొల్లి మాటలు చెప్పి, ముఖ్యమంత్రి అయిన తర్వాత వాటిని విస్మరించారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీగౌడ్‌తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గట్టిగుండ్ల ప్రకాశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు మధు యాష్కీగౌడ్ హాజరయ్యారు. ముందుగా కాలనీ స్థాపకుడు గుంటి జంగయ్య విగ్రహానికి మధుయాష్కీ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను అధికార పార్టీ నేతలు కాజేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తామని కేసీఆర్ చెప్పి ఆ వాగ్దానాలను విస్మరించారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తామే చేశామని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీనిచ్చారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్లు, ఉపాధి లేని మహిళలకు రూ.2500, ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అంతకుముందు టీడీపీ నేతలు సుజాత రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ యాదవ్, నాయకులు మకుటం సదాశివుడు, గోపాల్ ముదిరాజ్, అనసూయ, సుజాత, వసుధ, కావేరి, డి.శ్రీనివాస్, బత్తుల మల్లేష్ గౌడ్, శ్రీకాంత్, సాయి భరత్, నారాయణ, వెంకటయ్య, అధిక సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు

**'డబుల్' ఇండ్ల పేరుతో భారీ మోసం**

బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని చెప్పి మోసం చేసిందని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. బుడిగ జంగాల కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూం అని రాసి ఉన్న ఇటుకను చూపిస్తూ బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి సొంతింటి కల నెరవేర్చింది.. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.




# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో, సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ సమక్షంలో మరియు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఏపీహెచ్బి కాలనీ మాజీ అధ్యక్షులు ఎం. రాజ వర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాము, కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, యూత్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండా పట్టుకునే నాధుడే లేని సమయంలో, నిస్వార్థంగా నిజాయితీగా పనిచేసినోనికి విలువలు లేవు,



ఇటువంటి అండదండలు లేవు, కనుక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.





# బీఆర్ఎస్‌కు ప్రజల గుణపాఠం చెప్తారు

- సికింద్రాబాద్ లో పద్మారావు చేసిన అభివృద్ధి శూన్యం
- మెట్టుగూడలో కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

**సికింద్రాబాద్,విశాలభారతి:** బీఆర్ ఎస్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని దూద్ బావి, పిట్టల బస్తీ ,చింత బావి ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ..సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు ఓటమి తప్పదని అన్నారు.

నియోజకవర్గం లో బస్తీలను అభివృద్ధి చేయని పద్మారావు గౌడ్ ను ప్రజలు ఇంటికి పంపిస్తారు



అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో సికింద్రాబాద్ నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధిని పద్మారావు గౌడ్ తానే చేశానని చెప్పుకుని పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేండ్ల లో బీఆర్ ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సికింద్రాబాద్ లో అమలు చేయలేదని పేర్కొన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయని పద్మారావు గౌడ్ ను ప్రజలు నిలదీయాలని కోరారు. తనను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పద్మారావు పైన దుమ్మెత్తరు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గారెంటులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# సైక్లింగ్ యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ (హెచ్ సీ జీ ) ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు నిర్వహించనున్న సైకిల్ పోటీల పోస్టర్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ సైక్లింగ్ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కావున అందరూ సైకిల్ ద్వారా ఫిట్ గా ఉండాలన్నారు. అనంతరం హైదరాబాద్ సైకిల్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ 2017 సంవత్సరం నుంచి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో వరుసగా గత రెండేళ్లుగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ యాత్ర 13 మందితో దిగ్విజయంగా పూర్తి చేశామని ఈసారి కూడా నవంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే మూడవసారి యాత్రను విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. తమ గ్రూపుకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ సి జి సైకిల్ రైడర్లు : రేఖ సోలంకి, వెన్నెల బానోత్, డాక్టర్ నాగరాజు, సంతోష్, సోమశేఖర్, ప్రదీప్ బీరం, భావేష్ థాయల్, మోహిత్ అగర్వాల్, ప్రవీణ్ గోయల్, సురేష్ బాబు వట్టికుట్టి, రాహుల్ కసన, కావిష్ నక్కన, రవీందర్ రెడ్డి



# హస్తం గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

- **శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**
- **హఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ వి. జగదీశ్వర్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు.అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ కి సంపూర్ణ మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామన్నారు. అందులో భాగంగా హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్,హుడా కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వి.హారిక గౌడ్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# 4వ వార్డులో ఇంటింటికి బొట్టు కార్యక్రమం

**పాల్గొన్న శాలిని మహేందర్ రెడ్డి, చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి, కౌన్సిలర్ తుడుం గణేష్**

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గడప గడపకు బొట్టు కార్యక్రమం కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చామకూర శాలిని మహేందర్ రెడ్డి , చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుము గణేష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన ప్రజలను నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. మేడ్చల్ నుండి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలుపబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే సీఎం కేసీఆర్ పుణ్యమేనన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి మంత్రి మల్లారెడ్డి చేశారన్నారు. కనుక మేడ్చల్ నుండి మరోసారి మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాలి మహేందర్ రెడ్డి, మరి దీపిక నరసింహారెడ్డి. టౌన్ ప్రెసిడెంట్ శేఖర్ గౌడ్, కోఆప్షన్ నెంబర్ గీత మధుకర్ ,మహిళలు, యువకులుగ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# మాదిగల విశ్వరూపమేదో ప్రపంచానికి చూపిద్దాం

**ఎమ్మార్పియస్ జిల్లా ప్రధానకార్యదర్శి గ్యారసురేష్.**

**షాద్ నగర్, విశాలభారతి:** ఈ నెల 11న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడం ద్వారా ప్రపంచమే మన వైపు చూసేలా మాదిగల శక్తి ఏందో చూపిద్దామని ఎమ్మార్పియస్ జిల్లా ప్రధానకార్యదర్శి గ్యారసురేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంకు ముఖ్యఅథిదిగా వచ్చే ప్రధాని నరేంద్ర మోదీ ముందు మాదిగల శక్తి ఏందో నిరూపించడం ద్వారా మన సత్తా చూపిద్దామన్నారు.మన మాదిగల ఆకాంక్ష,ఆవేదనను ప్రధానికి ప్రత్యక్షంగా చూపించేందుకు ఈ సభను అవకాశంగా వినియోగించుకుందామన్నారు. అంతకు ముందు విశ్వరూప సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను కొత్తపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థుల మధ్య విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ మండలాధ్యక్షుడు చిర్ర శ్రీను,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరికలు**



**మేడ్చల్ ,విశాలభారతి:** అందరూ అనుకున్నట్టుగానే మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తన మార్కును చూపించడం మొదలుపెట్టారు. ఉద్యమ కాలం నుండి బిఆర్ఎస్ పార్టీలో తన వంతు కృషి చేసిన సుధీర్ రెడ్డికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా ఉద్యమంలో పాల్గొనలేని ఉద్యమాన్ని నీరు గాడ్చే ప్రయత్నం చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్టు కేటాయించడం పట్ల అసంతృప్తిలో ఉన్న మల్లి పెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొద్దిరోజుల క్రితం చేరారు. సుధీర్ రెడ్డి మంత్రి మల్లారెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా తన అనుచరులు ఎల్లంపేట్ గ్రామ సర్పంచ్ వెన్నెల రామకృష్ణుడు మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఎల్లంపేట, సోమారం, సైదోని గడ్డ తండా ఎంపిటిసి కుమార్ యాదవ్, ఎల్లంపేట గ్రామ సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు, సోమవారం మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గ్రామ వార్డు సభ్యులు హనుమాన్ల శారద ఎల్లంపేట గ్రామానికి చెందిన కూరాకుల శ్యామ్, మురుగని సత్యనారాయణ, సలేంద్ర అశోక్, కోరుపత్తి శ్రీకాంత్ ముదిరాజ్, నాయకులు గ్రామానికి చెందిన హనుమాన్ల సురేష్సై దోని గడ్డ తండా గ్రామానికి చెందిన మోహన్, శ్రీనివాస్ పాండు కాంగ్రెస్ పార్టీల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి తోటకూర అజయ్ యాదవ్ , బోడుప్పల్ కార్పొరేటర్, నూతనకల్ ఎంపిటిసి ఆశ సుల్తానా షహీన్ పాషా డబిల్ పూర్ ఎంపీటీసీ హేమలత, అరుణ్ కుమార్ మేడ్చల్ మాజీ కోఆప్షన్ సభ్యులు అక్రమ్ పాషా, మేడ్చల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్, నాయకులు తలారి ఎల్లయ్య ముదిరాజ్, మూడు గ్రామాల కార్యకర్తలు నాయకులు యువకులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మీ యాదవ్**



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గడపగడపకు కార్యక్రమానికి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ సతీమణి బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి యాదవ్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు.





# మైనారిటీల మద్దతు కోసం మంత్రి తలసాని యత్నం

**సనత్ నగర్ మైనార్టీలతో శ్రీనివాస్ యాదవ్ భేటీ**

**సనత్ నగర్ ,విశాలభారతి:** మైనార్టీల ఓట్లను సొమ్ము చేసుకునేందుకు మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్రైస్తవులు ముస్లింలతో ఆయన భేటీ అయ్యారు. ఈ ఎన్నికల్లో మైనారిటీలు తనకు మద్దతు తెలిపాలని, ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మరోవైపు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని ముస్లీం, క్రిస్టియన్ మైనార్టీ ల ముఖ్య నాయకుల సమావేశం లో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం లో అమలు అవుతున్నాయని చెప్పారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం చేసిందని అన్నారు. క్రిస్టియన్, ముస్లీం మైనారిటీ ల అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక కార్యక్రమాలు తమ ప్రభుత్వం చేసిందని వివరించారు. గ్రేవ్ యార్డ్ లు, మసీదులు, చర్చి ల అభివృద్ధి, మరమ్మతుల కోసం అధిక నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. పండుగలను కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం ప్రజాప మధ్య ఉంటూ సనత్ నగర్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా నేను అండగా ఉంటాననే విషయం అందరికీ తెలిసిందే నని అన్నారు. అభివృద్ధి ప్రదాత తలసాని శ్రీనివాస్ యాదవ్ కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు ప్రకటించారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ ప్రతినిధులు ప్రశాంత్, జయరాజ్, సామెల్, దయాకర్, శ్యామ్ సన్, సుధీర్ కుమార్, ముస్లీం ప్రతినిధులు, ఖలీల్, ఫహీం, నోమాన్ అబ్బాస్, రజాక్, కరీం, అఖిల్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు



# ఎల్బీనగర్లో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- **హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి**

**హయత్ నగర్, విశాల భారతి:** ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగా రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ ఉన్నా.. లేకున్నా.. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి సామ రంగా రెడ్డి అన్నారు. ప్రజలు సంపూర్ణమైన మద్దతు ను బీజేపీ కి ఇవ్వాలని, ఒక్కసారి అవకాశం ఇస్తే.. ఎల్బీనగర్ను నిర్ధిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ప్రెసిడెంట్ ఉగాది ఎల్లప్ప , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో అంతా అవినీతే శ్యామ్సన్ రాజు

- **రాజకీయా బలం తోనే అక్రమాలు**
- **శ్యామ్సన్ సేవలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం గుమ్మడి వెన్నెల**



**కంటోన్మెంట్ ,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న హయాంలో రెండు పడకల గదుల పథకంలో అంతా అవినీతి చోటుచేసుకుందని స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్సన్ రాజు ఆరోపించారు. మారేడుపల్లి, అంబేద్కర్ నగర్, సిల్వర్ కంపెనీ పలు ప్రాంతాల్లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ల పంపిణీ విషయంలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆయన స్పష్టం చేశారు. అండబలం,అధికార బలంతోనే సామాన్యులను పక్కనపెట్టి పార్టీ కార్యకర్తలకి, తొత్తులకు పట్టాలను అందించారని ఆయన పేర్కొన్నారు. అదికాక కొన్నేళ్లుగా బోర్డు రెండో వార్డు పరిధిలో మౌలిక సమస్యలపైన అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా బోర్డు యంత్రాంగంస్పందించకపోవడంతో పాటు అధికార పార్టీ నాయకులు వినతి పత్రాలు అందించిన ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదని సాంసంగ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే పైగా కాలనీ, రసూల్ పుర గల్లి ఇందిరమ్మ నగర్,పలు బస్తీలు నీట మునిగిపోవడం సర్వసాధారణమైందని ఆయన వివరించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుమ్మడి వెన్నెల మర్యాదపూర్వకంగా తనను కలిసి విషయాన్ని వెల్లడించారు. గెలుపుకు సహకరించాలని కోరారని, ప్రచారంలో పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని, 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు తీసుకెల్లి, హస్తం గుర్తును గెలిపించాలని కోరారన్నారు. ఈ సందర్భంగా పదుల సంఖ్యలో గుమ్మడి వెన్నెల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ శ్రీహరి, శ్రీనివాస్, సంజీవ్, సాయి ఆనంద్, అశ్రఫ్, వరప్రసాద్,యశ్వంత్, అజయ్ రాహుల్, మురళి సురేష్,మహేష్ సంపత్,నర్సింగ్, తాజ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డిని గెలిపించాలి

**కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్కురుమ ఆధ్వర్యంలో గడప గడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను అంటిస్తూ..కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కొడే నాగేందర్ కురుమ,23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొడే శ్రీశైలం కురుమ,23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్,కొడే వెంకటేష్, పెంజర్ల సాయి యాదవ్,రవి,నరేందర్,చింటు,ప్రవీణ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# దొరలను నమ్మితే ఉన్నది దోచుకుంటరు

- **కమలం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి చూపిస్తాం**
- **బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు**



**మహేశ్వరం, విశాల భారతి:** ఎన్నికల వేళ అభివృద్ధి నామం జపిస్తూ.. దొరలు దోచుకునేందుకు వస్తున్నారని, వాళ్లను మళ్లీ నమ్మి ఓటేస్తే అభివృద్ధి కాదు కదా.. ఉన్నది దోచుకుంటారని బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మంగళవారం మహేశ్వరం మండలం గంగారాం గ్రామశాఖ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన యువకులకు ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ కమలం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏట్లుంటదో చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, మల్లేష్, నగేష్, శ్రీ శైలం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీర్‌పేట్‌కార్పొరేషన్ జనప్రియ అపార్ట్ మెంట్స్ దగ్గర తిరుమల ఎన్ క్లేవ్ లో కాలనీ వాసులతో ప్రత్యేకంగా అందెల ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మహిళలు రోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సరఫరా సమస్యలను వివరించారు. బీజేపీ నాయకులు బుచ్చిరాములు, హనుమంతు, వెంకటేశ్‌గౌడ్ సహా కాలనీ వాసులు ప్రెసిడెంట్ రవి, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**తుంగతుర్తి రవి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ వార్డులో వేముల నాదము గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీ ల గురించి వివరించి కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోనికి తేవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుంగతుర్తి రవి , లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి ,నూతనంగా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా పేరిచర్ల రవి వర్మ, కవిడ కుమార్ ,రంజిత్ రెడ్డి ,సురేందర్ ,జంగాచారి ,లావణ్య ,జ్యోతి,భార్గవి ,స్వప్న ,లక్ష్మి ,కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com





బుధవారం,
08 నవంబర్ 2023
హైదరాబాద్









# పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు

- **శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్**
- **ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఏకగ్రీవ మద్దతు**

**పటాన్ చెరువిశాలభారతి :** ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా పారిశ్రామిక రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొందని, నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది పరిశ్రమలు ప్రారంభమవుతున్నాయని శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పటాన్ చెరు ఫౌండ్రీస్ అసోసియేషన్ సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో 6 వేలకు పైగా పరిశ్రమలు తమ ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ సులభతర వాణిజ్య విధానం తీసుకుని వచ్చి నూతన పరిశ్రమలకు రాష్ట్రాన్ని స్వర్గధామంగా తీర్చిదిద్దారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, శంకర్ యాదవ్, అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద రెడ్డి, వెంకటేశ్వర్లు, ఐలా అధ్యక్షులు రమేష్, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

**ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి..**

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా జరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనిల్, మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కులవృత్తులకు పెద్దపీట వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం..**

ఉనికి కోల్పోతున్న కుల వృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ లో ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్, సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.



# దండం పెడుతున్న దయ చూపండి

- **లాస్య నందిత**
- **కుటుంబ సమేతంగా ప్రచారం**
- **సాయన్న సేవలను మరవద్దని విజ్ఞప్తి**



**కంటోన్మెంట్ ,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ని అన్ని వార్డులో పాదయాత్ర చేపట్టిన ఆమె మరొకసారి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు వేసి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దివంగత నేత సాయన్న చేసిన అభివృద్ధిని మరువద్దని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగో వార్డులో కుటుంబ సమేతంగా ఓటర్లకు దండం పెట్టి దీవించాలని అభ్యర్థించారు. చిన్న పిల్ల పెద్ద ముసలి అందరినీ కలుపుకొని పోతూ పార్టీ ఇచ్చిన పథకాలను ప్రజలకు తీసుకెళ్లారు బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ హయాంలోని అభివృద్ధి జరిగిందని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని ఈ సందర్భంగా లాస్య నందిత వివరించారు. వయసు మళ్ళిన పెద్దల చేత ఆశీర్వాద వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ చైర్మన్ గజ్జల నగేష్, బోర్డు మాజీ మెంబర్ నళిని కిరణ్ స్థానిక పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు అక్రమాలకు నిలయాలు

- **బీఆర్ఎస్ హయాంలో బీసీలకు అన్యాయం, మిగతా వర్గాలకు మోసం**
- **బిసి వెల్ఫేర్ నుంచి నిధులు పక్కదారి**
- **ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ ఆయుధం వెన్నెల**
- **కంటోన్మెంట్ లో వైఎస్సార్ చెరువుతోనే సంక్షేమ పథకాలు అమలు**



**కంటోన్మెంట్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అక్రమాలకు నిలయాలైనాయని కాంగ్రెస్ అభ్యర్థి గద్దర్ వెన్నెల ఆరోపించారు. బీసీ సంక్షేమ నిధులు ఎక్కడ ఖర్చు చేశారు ఎటు వెళ్లాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం లో తలపెట్టిన సంక్షేమ పథకాల్లో అవినీతి జరిగిందని తెలిపారు డబల్ బెడ్ రూమ్ పంపిణీ లో స్థానిక మంత్రి, అధికార పార్టీకి సంబంధించిన వారికే దక్కాయని దుమ్మెత్తారు.


తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలున్నారని వారి నిధులను అక్రమంగా దోచారని ఏఐసిసి నేషనల్ మీడియా అధికార ప్రతినిధి శమ మహమ్మద్ అన్నారు. మంగళవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గద్దర్ వెన్నెలతో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 25 వేల కోట్ల రూపాయలు బిసిల అభివృద్ధి కోసం బడ్జెట్ పెట్టి ఆనిధులను పక్కదారి పట్టించారని రాష్ట్ర ప్రభుత్వం పై ఆమె విరుచుకుపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి గద్దర్ వెన్నెల 6 గ్యారంటీ లే కాంగ్రెస్ నా అధికారంలోకి తీసుకొస్తాయని భావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల2500 రూపాయలు, ప్రతి ఇంటికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డుతో పాటు,తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, రైతు భరోసా ద్వారా ప్రతి ఏట రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12,000, వరి పంటకు 500 బోనస్ ఇస్తాం, ఇందిరమ్మ ఇల్లు ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలం కేటాయించి, చేయూత పథకం ద్వారా వృద్ధులకు నెలకు నాలుగు వేల రూపాయలు పించను,10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

**బీసీ లను మోసం చేశారు**

రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలను రాజకీయ నిరుద్యోగులుగా చేయడమే కాకుండా వారికి ఎక్కడ న్యాయం జరగకుండా వివక్షకు గురి చేసిన మోసగాడుసీఎం కెసిఆర్ అంటూ ఉద్యమకారుడు నగేష్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకోవడం,17% ఇతరులకు పట్టం కట్టారని ఎద్దేవ చేశారు.బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ లోనిధులు మాయం చేసిన మోసగాడు సీఎం కేసీఆర్, కేవలం రెండు కోట్లు మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చి మిగతా వాటిని దారి మళ్లించారని లెక్కలు చూపడం విడ్డూరమన్నారు. గ్రామ సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పిటిసి రాష్ట్ర వ్యాప్తంగా వీరి మనుగడను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులు ముద్దుబిడ్డలకు కెసిఆర్ 9 ఏళ్ల హయాంలో విద్య వైద్యం అందని ద్రాక్ష లాగా మారి యువత ఉద్యమ సమయంలో వారు ప్రాణాలు అర్పిస్తే రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు నిధులు నియామకాలు లేక ప్రాణాలు తీసుకోవలసిన దౌర్భాగ్య స్థితి కల్పించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని, త్వరలోనేని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీ అవినీతి చిట్టా బట్టబయలు చేస్తామని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఏం అవసరం లేదు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, కంటోన్మెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్,శ్యామ్సన్,నాగేష్, సదానంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి ముఠా అరెస్ట్

**రూ. 25 లక్షల విలువైన, 87 కేజీల గంజాయి పట్టివేత**

**హయత్ నగర్, విశాల భారతి :** అక్రమ మార్గంలో త్వరగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయిని తరలిస్తున్న అంతరాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ వెల్లడించారు. మంగళవారం హయత్ నగర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా హయత్నగర్పోలీసులు పెద్ద అంబర్ పెట్ ఓఆర్ఆర్ వద్ద చెక్చేస్తుండగా ఓ షిఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారని డీసీపీ సాయిశ్రీ తెలిపారు. గంజాయిని రవాణా చేస్తున్న కారు డ్రైవర్ అతుల సావుత గైక్వాడ్ ను అరెస్ట్చేయగా మరో ఇద్దరు నిందితులు రాజు, సన్నాసిరావు పరారీలో ఉన్నట్లు డీసీసీ తెలిపారు. వారి వద్ద నుంచి కారు, ఒక మొబైల్ ఫోన్, రూ. 25 లక్షలు విలువ జేసే 87 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ తెలిపారు.

# ఎల్బీనగర్లో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**హయత్నగర్ కార్పొరేటర్ నవజీవన్రెడ్డి**

**హయత్ నగర్, విశాల భారతి:** ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగా రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ ఉన్నా.. లేకున్నా.. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి సామ రంగా రెడ్డి అన్నారు. ప్రజలు సంపూర్ణమైన మద్దతును బీజేపీ కి ఇవ్వాలని, ఒక్కసారి అవకాశం ఇస్తే.. ఎల్బీనగర్ను నిర్దిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ప్రెసిడెంట్ ఉగాది ఎల్లప్ప , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# తెలంగాణ ఆణిముత్యం నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్

**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ ఆణిముత్యం నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్ జయంతి కార్యక్రమం ముదిరాజ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం గన్ పార్క్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు అల్లం దుర్గం సురేష్ ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, వినయ్ ముదిరాజ్ తదితరులు హాజరై నెల్లి లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఆనాటి రోజుల్లోనే గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన చేసి తెలంగాణ ఆకాంక్షను బలంగా నిలిపారని కొనియాడారు. నేడు తెలంగాణ ఏర్పాటుకు కారణమైన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆనందమూర్తి,తోట సంజయ్, ధర్మేంద్ర, రమేష్, శ్రీనివాస్, మురళి, వరుణ్ తేజ్, టేకులు శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీతో రాష్ట్ర అభివృద్ధి

- **మహేందర్ రెడ్డి**
- **2వ వార్డు నుండి 80 మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**
- **టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఆకర్షితులై పార్టీలో చేరికలు**
- **మండల ఈశ్వరయ్య**

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకి చెందిన 80 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ మేడ్చల్ మండల నియోజకవర్గ ఇన్చార్జి చామకూర మహేందర్ రెడ్డి సమక్షంలో మండల ఈశ్వరయ్య, మండల రవికుమార్, నారెడ్డి శ్రీధర్రెడ్డి, ఆర్. రవి కిరణ్ గౌడ్,ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై భారీగా వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా ఇంత అభివృద్ధి జరుగులేదన్నారు. రైతుబీమా, రైతుబంధు, ఇంటింటికి నీళ్లు, దళితబంధు, 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కె దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి నాయకులు, ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేసి, భారీ మెజార్టీతో బీఆర్ఎస్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి శ్రీధర్ గౌడ్, నారెడ్డి నవాజ్ రెడ్డి, గొగికర్ నితీష్, మండల రవితేజ, మండల అభిలాష్, మందమల్ల ఈశ్వర్, దీపక్, దిలీప్, కృష్ణ, రాహుల్, పుట్నాల అంజన్, కానుకుంట రవి కిరణ్, కానుకుంట జగదీశ్వర్, మహ్మద్ అలీం, మహ్మద్ ఆజు, రాయ్యపల్లీ పెద్ద మలేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ లో చేరినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి,మాజీ ఉపసర్పంచ్ మర్రి నర్సింహ రెడ్డి, శ్రావణ్ కుమార్ గుప్త, మండల కేశవ్, కే. వెంకటేష్, మండమల్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ లో కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్టు డాక్టర్ సంజీవరెడ్డికి కేటాయించకపోవడంతో ఒక్కసారిగా నిరసనలు భగ్గుమన్నాయి. మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంజీవరెడ్డి ఇంటికి తరలి వచ్చి అక్కడి నుండి రాజీవ్ గాంధీ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ టైర్లను కాల్చి కాంగ్రెస్ పార్టీకి, టిపిసిసి స్టేట్ చీఫ్ రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా అధిష్టానం వెంటనే టికెట్టు పై పునరాలోచన చేసి, డాక్టర్ సంజీవరెడ్డి పార్టీ టికెట్ కేటాయించాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ లో చేరిన లక్ష్మీపతి గూడెం ఉపసర్పంచ్, కె.ఎస్.జి యువసేన సభ్యులు

**పటాన్ చెరు(జిన్నారం)విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆసక్తి చెబుతున్నారు. తాజాగా జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడిపల్లి అశోక్, కొర్లకుంట కె ఎస్ జి యువసేన నాయకులు రాజు, మామిడిపల్లి రమేష్, పేగడ మల్లేష్, నీరుడి యాదయ్య, బిక్షపతి, పాండు, భాగ్య, జయ శ్రీ, జయశ్రీ,అనూష, స్వాతి, సుజాత, రవి, జనార్ధన్, తదితరులు ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. క్రమశిక్షణకు మారుపేరైన బిఆర్ఎస్ పార్టీలో ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్గౌడ్, నల్తూరు గ్రామ సర్పంచ్ జనార్ధన్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.





# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- **రావాలి కాంగ్రెస్ కావాలి ఇందిరమ్మ రాజ్యం**
- **నందిపేట్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి**

**ఆర్మూర్ ,విశాలభారతి:** అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి అవకాశం ఇవ్వాలని మంగళవారం నందిపేట్ పట్టణంలోని విజయభేరిలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు, వినయ్ రెడ్డికి నందిపేట్ ప్రజలు ఘన స్వాగతం పలికారు భారీ గజమాలతో కాంగ్రెస్ శ్రేణులు సత్కరించారు ఆర్మూర్ నియోజకవర్గానికి ఇప్పటివరకు లోకల్ వ్యక్తి ఎమ్మెల్యేగా గెలవలేదని కావున నేను లోకల్ వ్యక్తిని కాబట్టి ఈసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు నందిపేట్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి గ్రామాలలో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రైతులు పండించే వరి ధాన్యానికి కడ్తల పేరుతో దోచుకుంటున్నారని అన్నారు, తరుగు పేరుతో క్వింటాలుకు మూడు కిలోల కడ్తను తీసి అందిన కాడికి జేబులు నింపుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో వినయ్ రెడ్డి సతిమణి అనన్య మండల అధ్యక్షులు మంద మహిపాల్, గోర్తరాజేందర్,ఇంద్రుడు,తోట రవి, శ్రీనివాస్,యూసుఫ్,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ వేసిన ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి

**ఆర్మూర్ ,విశాలభారతి:** మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి నామినేషన్ సెట్ ను వినయ్ రెడ్డి సతీమణి అనన్య మొదటి సెట్ నామినేషన్ వేశారు,నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అందజేశారు ఈ కార్యక్రమంలో మిర్ధ పల్లి సాయి రెడ్డి, గోర్త రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.